# కీర్తన 7

బెన్యామీను వంశస్థుడైన కూషుచెప్పిన మాటల విషయమై దావీదు యెహూవాను గూర్చి పాడినది. వీణనాదసహిత గీతము.
యెహోవా నా దేవా, నేను నీ శరణుజొచ్చియున్నాను. యెహోవా నా దేవా, నేను నీ శరణుజొచ్చి
యున్నాను. నన్ను తరుమువారిచేతిలోనుండి నన్ను తప్పించుము. నన్ను తప్పించువాడెవడును లేకపోగా
2 వారు సింహమువలె ముక్కలుగా చీల్చివేయకుండ నన్ను తప్పించుము.
3 యెహోవా నా దేవా, నేను ఈ కార్యము చేసిన యెడల
4 నాచేత పాపము జరిగినయెడల నాతో సమాధానముగా నుండినవానికి నేను కీడు చేసిన యెడల
5 శత్రువు నన్ను తరిమి పట్టుకొననిమ్ము. నా ప్రాణమును నేలకు అణగద్రొక్కనిమ్ము
నా అతిశయాస్పదమును మంటిపాలు చేయనిమ్ము. నిర్నిమిత్తముగా నన్ను బాధించినవారిని నేను
సంరక్షించితినిగదా. (సెలా)
6 యెహోవా, కోపము తెచ్చుకొని లెమ్ము. నా విరోధుల ఆగ్రహము నణచుటకై లెమ్ము
నన్ను ఆదుకొనుటకై మేల్కొనుము. న్యాయవిధిని నీవు నియమించియున్నావు గదా.
7 జనములు సమాజముగా కూడి నిన్ను చుట్టుకొనునప్పుడు వారికి పైగా పరమందు ఆసీనుడవు కమ్ము
8 యెహోవా జనములకు తీర్పు తీర్చువాడు. యెహోవా, నా నీతినిబట్టియు నా యథార్థతను బట్టియు నా
విషయములో నాకు న్యాయము తీర్చుము.
9 హృదయములను అంతరింద్రియములను. పరిశీలించు నీతిగల దేవా,
10 దుష్టుల చెడుతనము మాన్పుము. నీతిగలవారిని స్థిరపరచుము. యథార్థ హృదయులను రక్షించు దేవుడే
నా కేడెమును మోయువాడై యున్నాడు
11 న్యాయమునుబట్టి ఆయన తీర్పు తీర్చును ఆయన ప్రతిదినము కోపపడు దేవుడు.
12 ఒకడును మళ్లనియెడల, ఆయన తన ఖడ్గమును పదును పెట్టును. తన విల్లు ఎక్కుపెట్టి దానిని సిద్ధపరచి
యున్నాడు
13 వానికొరకు మరణసాధనములను సిద్ధపరచియున్నాడు. తన అంబులను అగ్నిబాణములుగా చేసియున్నాడు
14 పాపమును కనుటకు వాడు ప్రసవవేదన పడుచున్నాడు. చేటును గర్భమున ధరించినవాడై అబద్ధమును
కనియున్నాడు.
15 వాడు గుంటత్రవ్వి దానిని లోతు చేసియున్నాడు. తాను త్రవ్వినగుంటలో తానేపడిపోయెను.
16 వాడు తలంచిన చేటు వాని నెత్తిమీదికే వచ్చును. వాడు యోచించిన బలాత్కారము వాని నడినెత్తి మీదనే
పడును
17 యెహోవా న్యాయము విధించువాడని నేను ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదను
సర్వోన్నతుడైన యెహోవా నామమును కీర్తించెదను.

# Psalms 7

Shiggaion of David, which he sang unto the LORD, concerning the words of Cush the Benjamite.

1 O Lord my God, in thee do I put my trust: save me from all them that persecute me, and deliver me:

2 Lest he tear my soul like a lion, rending it in pieces, while there is none to deliver.

3 O LORD my God, if I have done this; if there be iniquity in my hands;

4 If I have rewarded evil unto him that was at peace with me; (yea, I have delivered him that without cause is mine enemy:)

5 Let the enemy persecute my soul, and take it; yea, let him tread down my life upon the earth, and lay mine honour in the dust. Selah.

6 Arise, O LORD, in thine anger, lift up thyself because of the rage of mine enemies: and awake for me to the judgment that thou hast commanded.

7 So shall the congregation of the people compass thee about: for their sakes therefore return thou on high.

8 The LORD shall judge the people: judge me, O LORD, according to my righteousness, and according to mine integrity that is in me.

9 Oh let the wickedness of the wicked come to an end; but establish the just: for the righteous God trieth the hearts and reins.

10 My defence is of God, which saveth the upright in heart.

11 God judgeth the righteous, and God is angry with the wicked every day.

12 If he turn not, he will whet his sword; he hath bent his bow, and made it ready.

13 He hath also prepared for him the instruments of death; he ordaineth his arrows against the persecutors.

14 Behold, he travaileth with iniquity, and hath conceived mischief, and brought forth falsehood.

15 He made a pit, and digged it, and is fallen into the ditch which he made.

16 His mischief shall return upon his own head, and his violent dealing shall come down upon his own pate.

17 I will praise the LORD according to his righteousness: and will sing praise to the name of the LORD most high.